ChimataMusic.com

## ఇదే ఇదే నేను కోరుకుందీ..

**చిత్రం: అందమే ఆనందం (1977)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

ఇదే.. ఇదే.. నేను కోరుకుందీ..

ఇలా.. ఇలా.. చూడాలనివుందీ॥

బిడియం మానేసి.. నడుమున చెయ్ వేసి..

బిడియం మానేసి.. నడుమున చెయ్ వేసి..

అడుగు అడుగు కలపాలనివుందీ॥

ఇదే.. ఇదే.. నేను కోరుకుందీ..

ఇలా.. ఇలా.. చూడాలనివుందీ॥

ఆహాహా ఆ అ ఆ.. లలలలా ఆ..

**చరణం 1:**

నాలోన మ్రోగే ఈ వేళలోన.. నీ లేత పరువాల వీణ..

ఈనాడు కురిసే నీ కళ్ళలోన.. అనురాగ కిరణాల వాన..

తలపుల తెర తీసి.. వలపులు కలబోసి..

తలపుల తెర తీసి.. వలపులు కలబోసి..

ఒదిగి ఒదిగి వుండాలని వుందీ!!

ఇదే.. ఇదే.. నేను కోరుకుందీ..

ఇలా.. ఇలా.. చూడాలనివుందీ..

బొమ్మలు మానేసి.. రంగులు చిమ్మేసి..

కనుబొమ్మలు కలపాలని వుందీ!!

ఇదే.. ఇదే.. నేను కోరుకుందీ..

ఇలా.. ఇలా.. చూడాలనివుందీ!!

**చరణం 2:**

ఎన్నెన్ని విరులు ఈ పాన్పు పైన.. మనరాకకై వేచెనేమో??

ఎన్నెన్ని మరులు ఈ రేయిలోన.. మనకోసమే వేచెనేమో??

మనసులు శృతి చేసి.. తనువులు జత చేసి..

మనసులు శృతి చేసి.. తనువులు జత చేసి..

పగలు రేయి కలపాలని వుందీ!!

ఇదే.. ఇదే.. నేను కోరుకుందీ..

ఇలా.. ఇలా.. చూడాలనివుందీ!!

**చరణం 3:**

మాటాడు బొమ్మా.. మనసున్న బొమ్మ.. నీ ముందు నిలిచింది చూడు..

మురిపాలు కోరీ.. అలవోలె చేరి.. నీ చెంప మీటింది నేడు..

కలవరమే లేదా?? కదలికయే లేదా??

కలవరమే లేదా?? కదలికయే లేదా??

కలసి ఊసులాడాలని వుందీ!!

ఇదే.. ఇదే.. నేను కోరుకుందీ..

ఇలా.. ఇలా.. చూడాలనివుందీ!!

ఇదే.. ఇదే.. నేను కోరుకుందీ..

ఇలా.. ఇలా.. చూడాలనివుందీ!!